# ఉర్రూతలూగించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

## చల్లా వెంకటకృష్ణారెడ్డి



**మాట్లాడుతున్న చల్లా వెంకటకృష్ణారెడ్డి**

**పట్టాభిపురం:** యువగర్జన కోసం నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు యువత, పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులను ఉర్రూతలూగిస్తాయని సాంస్కృతిక కమిటీ కన్వీనర్ చల్లా వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా తెదేపా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 5వ తేదిన ఉదయం గం. 10.00 నుండి మధ్యాహ్నం గం. 3.00వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, తెలంగాణ ప్రాంతాల నుంచి కళాకారులు యువగర్జన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిపారు. బృందావన భజన, కోలాటంతోపాటు యువతను ఆకట్టుకునేందుకు గ్రూప్ డ్యాన్స్‌లు, ఎన్టీఆర్ వేషధారణ, జానపద ఇంద్రజాలం, శ్రీకృష్ణుని ఏకపాత్రాభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. రాష్ట్ర పార్టీ సాంస్కృతిక విభాగం ఛైర్మన్ ఎన్. శివప్రసాద్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందన్నారు. పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఇక్కుర్తి సాంబశివరావు, యాగంటి దుర్గారావు, నిమ్మకాయల రాజనారాయణ, అన్నాబత్తుని శివకుమార్, వజ్జా రామకృష్ణ, మానుకొండ శివప్రసాద్, దారపనేని నరేంద్ర, మాదల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.